# BLUE PRINT

## I PUC TELUGU 2022-23

| క్ర. సం. | Blue Print | | Knowledge | | | | | | | Comprehension | | | | | | | Appreciation | | | | | | | Skill | | | | | | | Total |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పద్య భాగము | | 1 | 2 | 3 | 4 | 5 | 9 | 10 | 1 | 2 | 3 | 4 | 5 | 9 | 10 | 1 | 2 | 3 | 4 | 5 | 9 | 10 | 1 | 2 | 3 | 4 | 5 | 9 | 10 | |
| 1. | ఏకలవ్యుడు | | 1 | | | 1 | | | | | | | | | | | | | | | | | | | | | | | | | 05 |
| 2. | కన్యక | | | | 1 | | | | | | | | | | | | 1 | | | | | | | | | | | | | | 04 |
| 3. | గజేంద్రమోక్షము | | 1 | | | | 1 | | | | | 1 | | 1 | | | | | | | | | | | | | | | | | 14 |
| 4. | హనుమంత్సందేశము | | 1 | | 1 | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | 04 |
| 5. | కుంతీకుమారి | | 1 | | 1 | | 1 | | | | | | | | | | | | | 1 | | | | | | | | | | | 13 |
| 6. | హంపీక్షేత్రము | | | | | | 1 | | | | | | | | | | | | | | | | | | | | | | | | 05 |
| 7. | వ్యాసమహర్షి | | 1 | | | | | | | | | | | 1 | | | | | | | | | | | | | | | | | 06 |
| 8. | గోదావరి | | | | | | | | | 1 | | | | | | | | | | | | | | | | | | | | | 01 |
| | గద్య భాగము | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| 9. | బుద్ధిబలం | | | | | | | | | 1 | | | | | | | | | 1 | | | | | | | | | | | | 04 |
| 10 | విదురనీతులు | | | | | | | | | 1 | | | | | | | | | | | | | | | | | | | | | 01 |
| 11. | బసవేశ్వరుడు | | | | | | | | | 1 | | | | | | | | | | | | | | | | | | | | | 01 |
| 12. | సౌరశక్తి | | | | | | | | | 1 | | | 1 | | | | | | | | | | | | | | | | | | 05 |
| 13. | వివేకానంద సందేశం | | | | | | | | | | | | | | | | 1 | | | | | | | | | 1 | 1 | | | | 08 |
| 14. | నిగమశర్మ అక్క | | | | | | | | | | | | | | | | 1 | | | | | | | | | | | | | | 01 |
| 15. | ఎర్రనగారి సావిత్రి | | | | | | | | | | | | | | | | 1 | | | 1 | | | | | | | | | | | 05 |
| 16. | త్యాగరాజు | | | | | | | | | | | | | | | | 1 | | | | | | | | | 1 | | | | | 04 |
| 17. | కెంపేగౌడ | | | | | | | 1 | | | | | | | 1 | | | | | | | 1 | | | | | | | | | 27 |
| 18. | వ్యాకరణం | | | 2 | | | 1 | | | | 1 | | | | | | | 1 | | | | | | | 1 | | | | | | 15 |
| 19. | లేఖలు | | | | | | 1 | | | | | | | | | | | | | | 1 | | | | | | | | | | 10 |
| 20. | వ్యాసాలు | | | | | | | | 1 | | | | | | | 1 | | | | | | | | | | | | | | 1 | 30 |
| 21. | అపరిచిత గద్యం | | 1 | | | | | | | 1 | | | | | | | 1 | | | | | | | 2 | | | | | | | 05 |
| 22. | సొంత వాక్యాలు | | | | 1 | | | | | | | 1 | | | | | | | 1 | | | | | | | 1 | | | | | 12 |
| | | | 6 | 4 | 12 | 4 | 25 | 9 | 10 | 6 | 2 | 6 | 4 | 10 | 9 | 10 | 6 | 2 | 6 | 8 | 5 | 9 | 0 | 2 | 2 | 9 | 4 | 0 | 0 | 10 | 180 |

# MODEL QUESTION PAPER - 1

## SUBJECT : I PUC TELUGU

**TIME: 3 Hr. 15 Mins.** **Max. Marks: 100**

---

**I. క్రింది వానికి సరైన సమాధానాలు రాయండి.** **15 × 1 = 15**

1. నన్నయ కాలము __________ శతాబ్దము.

   (ఎ) 12 వ (బి) 10 వ (సి) 13 వ (డి) 11 వ

2. పోతనగారి బిరుదము __________

   (ఎ) కవిబ్రహ్మ (బి) ఆదికవి
   (సి) ఆంధ్రకవితా పితామహుడు (డి) సహజపాండిత్యుడు

3. ఆంజనేయుని తల్లి __________

   (ఎ) అనసూయ (బి) అంజనీదేవి (సి) అంజలిదేవి (డి) ఊర్వశి

4. కుంతి బిడ్డను ఏనదిలో వదిలింది __________

   (ఎ) నర్మదానదిలో (బి) గంగానదిలో (సి) బ్రహ్మపుత్రలో (డి) కావేరినదిలో

5. వ్యాసమహర్షి తండ్రి __________

   (ఎ) గౌతముడు (బి) కణ్యుడు (సి) వశిష్టుడు (డి) పరాశరుడు

6. గోదావరి దేనితో __________ హస్తాలుకలిపింది.

7. శశము అనగా __________

8. మూర్ఖులమొదటి లక్షణము __________

9. బసవేశ్వరుని భార్యపేరు __________

10. జీవుల మనుగడకు మూల అవసరాలు __________

11. స్వామివివేకానందుని తల్లిదండ్రులెవరు?

12. నిగమ శర్మ అంటే అర్థమేమి?

13. సావిత్రి భర్త ఎవరు?

14. త్యాగయ్య జన్మదినమేది?

15. కన్యక నగలను ఏమి చేసింది?

**II. ఈ గద్యాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 5 × 1 = 5**

పుణ్యకర్మ లెక్కువగా చేసినవారు స్వర్గాదిలోకములకు వెళ్ళి పుణ్యఫలములైన సుఖభోగముల ననుభవింతురు. పుణ్యము నశించగనేవారు తిరిగి భూలోకమున జన్మింతురు. అట్లే, పాపము లొనర్చినవారు నరకమున కేగి దుఃఖముల ననుభవింతురు. కాబట్టి మానవుడు సత్కర్మలొనర్చి ఉత్తమస్థితి నొందుటకు ప్రయత్నింప వలెను. ప్రారబ్ధ కర్మను మనము మార్చుకొన లేము... కాని, భవిష్యత్తు మనచేతిలో నున్నదనుట నిశ్చయము. కాగ మానవుడు సత్కర్మలొనర్చి ఉత్తమగతి నొందుటకు తప్పక యత్నింప వలెను.

16. పుణ్యము చేసినవారు ఏలోకమునకు వెళ్ళెదరు?

17. పుణ్యము నశించగనే తిరిగి వారు ఏలోకమునకు వత్తురు?

18. పాపములొనర్చినవారు ఎచ్చటి కేగుదరు?

19. దేనిని మనము మార్చుకొన లేము?

20. మానవుడు ఎందుకొరకు ప్రయత్నించ వలెను?

**III. క్రింది వానిలో మూడింటిని విడదీసి సంధిపేరు సూత్రము రాయండి. 3 × 2 = 6**

21. దేహంబిదె

22. అక్కోమలి

23. నిట్టూర్పు

24. ఏమిసేతు

25. స్వారియొనర్చిన

**IV. క్రింది వానిలో నాల్గింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 4 × 3 = 12**

26. పదం పద్యం పట్టి నిలిచెను కీర్తు లపకీర్తుల్

27. చుక్కలు తలపువ్వులుగా

28. వినడె చూడడె తలపడె వేగరాడె

29. వంతు నీపాలంబడియె

30. ధనానికంటే గుణానికే ప్రథమ గౌరవం

31. అయితే ఆడబ్బును దేవుడే కాపాడుకుంటాడు

32. నినుబోలిన రత్నము నాకు దక్కునే

**V. వినిలో రెండింటికి సొంతవాక్యాలు రాయండి.** **2 × 3 = 6**

33. ఉడుతా భక్తి.

34. ఈడు జోడు.

35. దిక్కులేని వారికి దేవుడేదిక్కు.

36. కొంగుబంగారం

**VI. క్రింది వానిలో మూడింటికి సమాధానలు రాయండి.** **3 × 4 = 12**

37. ఏకలవ్యుడు ఏరీతిగా అస్త్ర విద్యలు నేర్చాడు?

38. పెట్టెను అమర్చడానికి కుంతి ఏమేమిచేసింది.

39. స్వామి వివేకానందుడు సన్యాసం స్వీకరించిన విధమెటిది.

40. శ్రీకృష్ణరాయల వైభవ మెట్టిది?

41. వ్యవసాయరంగంలో సౌర్య శక్తి ఎలా ఉపయోగపడుతుంది.

**VII. క్రింది పద్యాలలో ఒకదానిని పొరభంగము లేకుండా పూరించండి.** **1 × 5 = 5**

42. ఎవ్వనిచే జనించు ______________ శరణంబు వేడెదన్.

43. మునిమంత్రమ్ము ______________ కుంతి సౌభాగ్యముల్.

**VIII. క్రింది పద్యాలలో ఒకదానికి భావము రాయండి.** **1 × 5 = 5**

44. అలవైకుంఠపురంబులో నగరిలో నామూల సౌధంబుదా.
పల మందార వసాంతరామృత సరఃప్రాంతేందు కాంతోపలో
త్పల పర్యంక రమావినోదియగు నాపన్న ప్రసన్నుండు వి
హ్వల నాగేంద్రము ''పాహిపాహి'' యన గుయ్యాలించి సంరంభియై.

45. అది రమణీయ పుష్పవన – మావన మందొక మేడ – మేడపై
నదియొక మాఱుమూలగది – ఆగది తల్పులు తీసి మెల్లగా
పదునయిదేండ్ల యీడుగల బాలిక – పోలిక రాచపిల్ల – జం
కొదవెడి కాళ్ళతోడ దిగుచున్నది క్రిందకు మెట్లమీదుగన్!

**IX. గణవిభజన చేసి యతిని గుర్తించి ఏ పద్యపాదమో తెల్పండి.** **1 × 5 = 5**

46. కనకము తాచినన్ కొలిమి గాచిన తగ్గనె పన్నె వాసియున్.

**X. ఇందులోగల అలంకారమును వివరించండి.** **1 × 5 = 5**

47. కలడు కలండనెడువాడు కలడో ! లేడో !

**XI. వీనిలో ఒకదానిని గూర్చి లేఖ వ్రాయండి.** **1 × 5 = 5**

48. సెలవు మంజూరుకోసం కళాశాల అధ్యక్షులకు లేఖ.

49. ఉద్యోగానికి దరఖాస్తు చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారికి లేఖ.

**XII. వీనిలో ఒకదానిని గూర్చి రాయండి.** **1 × 9 = 9**

50. కెంపేగౌడ బాల్య విశేషములను తెల్పండి.

51. కెంపేగౌడ బెంగళూరు నగరమును వృద్ధి చేసిన విధమును వివరింపుము.

52. కెంపేగౌడ నిర్బంధము నకు కారణములు తెల్పుము.

**XIII. వీనిలో ఒకదానిని గూర్చి వ్యాసం వ్రాయండి.** **1 × 10 = 10**

53. నిరుద్యోగ సమస్య.

54. అవినీతి నిర్మూలన.

55. పరిశుభ్రత–పచ్చదనం

********